بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 22.11.2024 (Telugu)**

# హుదైబియా శాంతి ఒప్పంద నేపథ్యంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా దుఆల కొరకు పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 22.11. 2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔ بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. హుదైబియా శాంతి ఒప్పందం గురించి ప్రస్తావన జరుగుతుంది. బుదైల్ బిన్ వర్ఖా ఖుజాయీతో పాటు ఇతర ఖురైష్ నాయకులు దూతలుగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిన ప్రస్తావన కూడ లభిస్తుంది. దీని వివరాలను హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు ప్రస్తావించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హుదైబియా లోయకు చేరుకొని ఒక చెలిమ వద్ద విడిది చేసిరి. అనుచరులు (రజి) గుడారాలు వేసుకున్న తర్వాత అక్కడికి సమీపంలోనే ఉంటున్న ఖుజాఅ తెగ నాయకుడు బుదైల్ బిన్ వర్ఖా తన కొద్ది మంది సహచరులతో కలిసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అగుటకు వచ్చెను. అతడిట్లు తెలిపెను. మక్కా నాయకులు యుద్ధం కొరకు సిద్ధంగా ఉన్నారు, వారెన్నడు మిమ్ములను మక్కాలో ప్రవేశించనివ్వరు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మేము యుద్ధం చేయు ఉద్ధేశంతో రాలేదు. కేవలం ఉమ్రా ఉద్ధేశంతో వచ్చాము. యుద్ధ అగ్ని మక్కా ఖురైష్‌లను దహనం చేసి మట్టిలో కలిపివేసినను వీరు గుణపాఠం నేర్చుకోలేదు. వారు నాతో యుద్ధం చేయకుండా నన్ను ఇతరుల కొరకు స్వతంత్రంగా విడిచిపెట్టే ఒప్పందం కొరకు నేను సిద్ధంగా ఉన్నాను. అయినను వీరు నా ఈ ప్రతిపాదనను రద్ధు చేసి యుద్ధ వాతావరణంకు ఆజ్యం పోస్తున్నారు. నేను దేవుని ప్రమాణం చేసి చెప్తున్నాను. ఈ మార్గంలో నా ప్రాణం పోయేంత వరకు లేదా దేవుడు నాకు విజయమందించే వరకు నేను కూడ ఈ పోటీ నుండి తప్పుకోను. నేను ఈ పోటీలో ప్రాణం కోల్పోయినచో ఈ సమస్య ముగిసిపోతుంది. కాని దేవుడు నాకు విజయమందించి, నా ధర్మంనకు విజయం లభించినచో మక్కా వారు కూడ విశ్వసించుటకు సంకోచించ కూడదు.

వారి సల్లల్లాహు అలైహి వసల్లం వినమ్రపూర్వక, సానుభూతితో కూడిన ప్రసంగం బుదైల్ బిన్ వర్ఖాను చాలా ప్రభావితం చేసెను. అతడు వారితో ఇట్లు వేడుకొనెను. మీరు నాకు కొంచెం గడువు ఇవ్వండి. మక్కాకు చేరుకొని నేను మీ సందేశం అందించి, సంధికి ప్రయత్నిస్తాను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతించిరి. బుదైల్ మక్కాకు చేరుకొని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శాంతి ప్రతిపాదనను తెలియజేసెను. ఉద్రేకం గల వ్యక్తులు దానిని తిరస్కరించగా అనుభవజ్ఞులు

ప్రతిపాదనను వినిపించుటకు అనుమతించిరి. అప్పుడు సఖీఫ్ తెగ ప్రముఖ నాయకుడు ఒక వ్యక్తి ఉర్వ బిన్ మస్ఊద్ తన అభిప్రాయంను తెలుపుతు ఇట్లనెను. ఈ వ్యక్తి అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ ముందు ఒక మంచి విషయంను ప్రవేశపెట్టాడు. ఈ ప్రతిపాదనను మీరు అంగీకరించ వలెను. మీ తరపున ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్దకు చేరుకొని మాట్లాడుటకు మీరు నాకు అనుమతించండి. అతడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఇట్లు హెచ్చరించెను. మీరు మీ జాతిని యుద్ధంలో నాశనం చేశారు. అరబ్బులలో ఇంతటి దౌర్జన్యం మరెవరు చేయలేదు కాబోలు. ఖురైష్లు విజయం సాధించినచో మీ అనుచరులు మిమ్ములను వదిలి పారిపోతారు. మీరు ఖురైష్తో యుద్ధం చేసినచో వీరు మిమ్ములను ఖురైష్కు అప్పగిస్తారు. తద్వారా వారు మిమ్ములను బంధిస్తారు. ఇంతకంటే కఠినమైన మరో విషయమేముండును? వారి సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక కూర్చున్న హజ్రత్ అబూబక్ర్ (రజి) కోపగించుకొని ఇట్లనిరి. తమ విగ్రహం లాత్ను ముద్దాడుతు తిరగండి. అనగా దానిని పూజించండి. ఇలాంటి మాటలు నువ్వు మాతో మాట్లాడకు. మేము వీరి సల్లల్లాహు అలైహి వసల్లంను విడిచిపెట్టుతామా?

ఇతడెవడు? అని ఉర్వ ప్రశ్నించెను. వీరు అబూబక్ర్ (రజి) అని ప్రజలు సమాధానమిచ్చిరి. అతడిట్లనెను. అల్లాహ్ ప్రమాణంగా! నాపై నీదొక ఉపకారం లేనిచో నేను నీకు తప్పక సమాధానం ఇచ్చేవాడిని. ఒకప్పుడు ఉర్వ సహాయం కోరినందున ఒక నష్టపరిహారం చెల్లించుటకు వారు (రజి) పది ఒంటెలు అతనికి ఇచ్చి సహాయం చేసిరి.

అతడు సంభాషణ ముగించుకున్న తర్వాత వారు సల్లల్లాహు అలైహి వసల్లం బుదైల్ బిన్ వర్ఖాకు తెలిపిన విషయాలే తెలిపి ఒక గడువు వరకు శాంతి ప్రతిపాదన పంపారు. అనంతరం అతడు ఖురైష్ వద్దకు చేరుకొని ఇట్లనెను. ఓ నా ప్రజలారా! ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) కు అతని అనుచరులు (రజి) విధేయత వహించినట్లు విధేయత వహించబడే రాజును నేనెన్నడు చూడలేదు. హుజూరె అన్వర్ వ్యాఖ్యానిస్తు ఇట్లనిరి. అవిశ్వాసుల నుండి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హెచ్చరించుటకు అతడు వచ్చెను. కాని అతడు అక్కడ చూసిన దృశ్యంతో అతడు ప్రభావితమయ్యెను. అదే విషయంను అతడు అవిశ్వాసులకు తెలిపెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశంలో అతడు గమనించిన విషయాలన్నిటిని పూసగుచ్చినట్లు చెప్పెను. అనంతరం ఇట్లనెను. అతడు మీ కొరకు ఒక మంచి ప్రతిపాదన ప్రవేశపెట్టెను. కావున దానిని స్వీకరించండి. మీరు అతనికి విరుద్ధంగా ఖడ్గంను ఉపయోగించుటకు సంకల్పించినచో అతడు కూడ మీకు విరుద్ధంగా ఖడ్గంను వినియోగిచును.

అతడు అనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన సంధి ప్రతిపాదనను లేదా ఉమ్రా విషయంను మీరు స్వీకరించండి. నేను మీ శ్రేయోలాభిలాషిని. ఖానా కాబా దర్శనం కొరకు వచ్చిన వ్యక్తికి విరుద్ధంగా మీకు సహాయం లభించదని కూడ నేను భయపడుతున్నాను. అతని వద్ద బలిదానపు పశువులు ఉన్నాయి. వాటిని బలిదానమిచ్చిన తర్వాత వారు తిరిగి పోతారు.

అనంతరం హలీస్ బిన్ అల్ఖమ కనానీ అహాబీష్ నామం గల వ్యక్తి కూడ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో చర్చించుటకు వచ్చెను. అతను బలిదానపు పశువులను, అనుచరుల

స్థితిని చూసి చాలా ప్రభావితమై ఖురైష్‌కు విషయాలన్నిటిని వివరించెను. కాని ఈ పరిస్థితులన్నిటిని విని ఖురైష్‌లు అతణ్ణి ప్రగామీణ వ్యక్తిగా నిర్ణయించి అతడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మోసాలకు గురైనాడని నిర్ణయించిరి.

ఈ ప్రయాణంలో అనారోగ్య కారణం వలన ఇహ్‌రామ్ (ఉమ్రా దుస్తులలో) తమ తల కేశములు తీయించుకొనుటకు అనుమతి అభించిన ప్రస్తావన కూడ లభిస్తుంది. ఖురైష్ అనుమతితో దూతగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిన దూతలలో మిక్‌రజ్ బిన్ హఫ్స ప్రస్తావన కూడ లభిస్తుంది. అతడు వచ్చినప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇతడు మోసగాడు. మరో కథనంలో దుష్టుడు అనే పదం కూడ గలదు. అతనితో కూడ వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఉర్వాతో చెప్పిన విషయాలే చెప్పారు. అనంతరం అతడు తన సహచరుల వద్దకు తిరిగి పోయెను. తనతో వారు సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన విషయాలను తెలిపెను.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ దూతగా హజ్రత్ ఖిరాష్ బిన్ ఉమయ్యను పంపిన ప్రస్తావన కూడ లభిస్తుంది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒంటె సాలబ్ మీద వారిని తాము ఏ ఉద్దేశంతో వచ్చామో ఆ సందేశం ఖురైష్ ప్రజలకు అందించుటకు పంపించిరి. ఇక్రమ బిన్ అబూజహ్ల్ వారి ఒంటె కాళ్లను కోసివేయుటకు సంకల్పించెను. కాని అహాబీస్ అడ్డుకొనెను. అనంతరం హజ్రత్ ఖిరాశ్ (రజి) తిరిగి రాగలిగిరి. కావున వారు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని జరిగిన సంఘటన మొత్తం చెప్పిరి.

ఖురైష్‌లు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయుటకు సంకల్పించి సుమారు 40 మందిని (మరొక కథనం ప్రకారం 80 మందిని) ఒక బృందం రూపంలో పంపిరి. ముస్లింల గుడారాల చుట్టు తిరుగుతు నష్టం కలిగించాలని వారు ఆదేశించబడిరి. తుదకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయుటకు కూడ కుట్ర పన్నిరి. కాని ముస్లింల జాగరూకత వలన వీరందరు బంధించబడిరి. చాలా ఆగ్రహంతో ఉన్నను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారందరిని క్షమించి సంధికి ప్రయత్నించిరి.

బైహఖీ కథనం మేరకు హజ్రత్ ఉమర్ (రజి)ను ఖురైష్‌తో చర్చించుటకు పంపించాలని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని పిలిపించిరి. కాని వారిట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్‌కు నా శత్రుత్వం తెలుసు. నాకు రక్షణ కల్పించే వ్యక్తి బనూ అదీ వంశంలో లేడు. అయినను మీరు కోరినచో నేను వెళ్తాను. (కాని లక్ష్యం నెరవేరదు). అందుకే మక్కాలో నా కంటే ఎక్కువ గౌరవమర్యాదలు గల వ్యక్తి గురించి నేను మీకు తెలుపుతాను. అతని వంశం చాలా పెద్దది. వారు అతనికి రక్షణ కల్పింతురు. ఆ వ్యక్తి హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) ను పిలిపించి, ఇట్లనిరి. నువ్వు ఖురైష్ వద్దకు చేరుకొని మనం యుద్ధం కొరకు రాలేదు, ఉమ్రా చేయుటకు మాత్రమే వచ్చామని తెలుపుము.

హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) మక్కా చేరుకొని అబూసుఫ్యాన్ కూడ ఉన్న ఖురైష్ సమూహంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సందేశం అందించిరి. కాని ముస్లింలు ఈ సంవత్సరం

మక్కాలో ప్రవేశించరాదనే అంశంపై ఖురైష్ మొండికేసిరి. హ్రజత్ ఉస్మాన్ (రజి)కు వంటరిగా ఖానా కాబా ప్రదక్షిణ చేయుటకు ఖురైష్ ప్రతిపాదించిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ప్రవేశించకుండా నిలువరించబడగా నేను ప్రదక్షిణ చేయలేనని వారి ప్రతిపాదనను హ్రజత్ ఉస్మాన్ (రజి) తిరస్కరించిరి. ఖురైష్ ఏ విధంగాను విశ్వసించనందున విధిలేక హ్రజత్ ఉస్మాన్ (రజి) తిరిగి రావడానికి సిద్ధమైరి.

ఈ సందర్భంగా మక్కాలోని దుష్టులు ఒక రకమైన ఇబ్బందికర పరిస్థితిని సృష్టించిరి. బహుశా ఒప్పందంలో మాకు అనుకూలమైన షరతులు అంగీకరించబడతాయనే ఉద్దేశంతో వారు హ్రజత్ ఉస్మాన్ (రజి), అతని సహచరులను మక్కాలోనే ఆపుకొనిరి. హ్రజత్ ఉస్మాన్ (రజి)ను మక్కా వాసులు హత్య చేశారనే దుష్ప్రచారం ముస్లింలలో వ్యాపించినది. ఈ వార్త అందినప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తీవ్ర కోపం, బాధ కలిగెను. అప్పుడే వారు సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడ బైఅతె రిజ్వాన్ తీసుకొన్నారు.

ఈ వార్త హుదైబాయకు చేరుకున్నప్పుడు ముస్లింలలో తీవ్ర ఉద్రేకం ఏర్పడినది. ఎందుకనగా హ్రజత్ ఉస్మాన్ (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లుడు, అనుచరులలో గౌరవనీయులుగా ఉండిరి. మక్కాకు ఇస్లామీ దూతగా వెళ్ళిరి. ఆయా రోజులు నిషేధిత నెలలోనివి. అది నిషేధిత నెల. మక్కా పూర్తిగా హరమ్ ప్రాంతంలోనిది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తక్షణమే ముస్లింలందరిని ఒక బబూల్ వృక్షం క్రింద సమావేశపరచిరి. అనుచరులు ఏకమైన తర్వాత ఈ వార్తను ప్రస్తావించి ఇట్లనిరి. ఈ వార్త నిజమైనచో అల్లాహ్ ప్రమాణంగా! ఉస్మాన్ ప్రతీకారం తీర్చుకోనంత వరకు మనం ఇక్కడి నుండి తిరిగి వెళ్లం. అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇస్లాంలో గల పద్ధతి ప్రకారం నా హస్తంన బైఅత్ చేయండి. మీలోని ఎవ్వరు వీపు చూపనని, తమ ప్రాణాలను త్యాగం చేయునని కాని ఎట్టి పరిస్థితిలో తమ స్థానంను వదలనని ప్రతిజ్ఞ చేయుము.

ఖుత్బా చివరలో ప్రపంచ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా దుఆలకు పిలుపునిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి. జమాఅత్ సభ్యులు తమ తమ గృహాలలో రెండు మూడు నెలలకు సరిపడు ఆహార ధాన్యాలు నిలువ పెట్టుకోవలెను. అన్నిటికంటే ముఖ్యమైన విషయం అల్లాహ్ తఆలా సామీప్యం, అతని ప్రీతిని పొందుటకు కృషి చేయవలెను. అతనితో సంబంధము ఏర్పరచుకొనడంతో పాటు అందులో మరింత ముందుకు వెళ్ళుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తఆలా మనందరిని ఇందుకు అనుగ్రహించు గాక!

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ۔ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*